క్లుప్తంగా

నామినేషన్ విత్ డ్రా

బరిలో 31 మంది అభ్యర్థులు

మహేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఇండిపెండెంట్ అభ్యర్థి అరవింద్‌రెడ్డి మర్యాద తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. ప్రస్తుతం 31 మంది అభ్యర్థులు 50 నామినేషన్ సెట్లు దాఖలు చేసి బరిలో ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నామినేషన్ల విత్‌డ్రా చేసుకోవడానికి అవకాశం ఉందని రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్ తెలిపారు.

సద్దుమణిగిన వివాదం



కార్తీక్ రెడ్డితో జల్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు

పహాడీషరీఫ్: పార్టీ పదవులకు రాజీనామా చేసిన జల్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. రాజీనామా చేసిన పార్టీ జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్(హామెద్), ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.బేగ్ షాకీర్, అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు అంజద్ ఖాన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఫెరోజ్‌లతో మంత్రి సబితారెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి మంగళవారం సమావేశమై.. పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని నచ్చజెప్పడంతో వారు శాంతించారు. కలిసికట్టుగా సబితారెడ్డి విజయం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న లార్డ్స్ స్కూల్ యాజమాన్యం

బడంగ్‌పేట్: లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎఫ్ఏ పోటీల్లో కప్‌ను కైవసం చేసుకున్న విద్యార్థులను ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, ఇన్‌చార్జి రేఖాసాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు



జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ తదితరులు

కందుకూరు: 70వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను పురస్కరించుకుని పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సహకార జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సాధ పాండురంగారెడ్డి, ఆనంద్, యశోధ, అంజమ్మ, నాయకులు మన్నే జయేందర్, రాంచంద్రారెడ్డి, సీఈఓ యాదగిరిరెడ్డి, ఏసీఈఓ రాములు, సిబ్బంది మహేశ్, శంకర్ పర్వతాలు, కీర్తిని, మహేశ్, రాకేష్, అంజనేయులు, జ్యోతి, బ్యాంకు సిబ్బంది శ్రావణ్ పాల్గొన్నారు.

రైతుబంధు పెంచుతాం



బీఆర్ఎస్‌లో చేరుతున్న అమీర్‌పేట్ గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరుతున్న మహేశ్వరం గ్రామ యువకులు

మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడి సహాయం రూ.16 వేలు ఇస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అమీర్‌పేట్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నియోజకవర్గ బీసీసెల్ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సబితారెడ్డి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం రైతుబంధు కింద ఎకరానికి ఇస్తున్న రూ.10 వేలను, క్రమంగా రూ.16 వేలకు పెంచుతామన్నారు. వంట గ్యాస్‌ను రూ.400లకే సిలిండర్, ఆసరా పెన్షన్లను రూ. 2016 నుంచి రూ.5016, వికలాంగులకు రూ.6016 పెంచుతామన్నారు. కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా రూ.15 లక్షల బీమా అందిస్తామన్నారు. మహేశ్వరంలో తాను చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ యువ నాయకులు ఆకుల వీరుబాబు ఆధ్వర్యంలో మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మహేశ్వరంలో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రాయప్ప, అమీర్‌పేట్ ఉప సర్పంచ్ నర్సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవవరం గౌడ్, పార్టీ నాయకులు వెంకటేశ్‌గౌడ్, మచ్చేందర్ గౌడ్, ఇమ్మడి అనిల్, మల్లేశ్ పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



బడంగ్‌పేట్: కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నందీశ్వర్‌రెడ్డి



మీర్‌పేట: అంబేద్కర్‌నగర్‌లో ఓ వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

మీర్‌పేట: మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మీర్‌పేట కార్పొరేషన్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం జిల్లెలగూడ అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు చల్లా కవిత, సిద్దాల మౌనికలు ఆరు గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కేఎల్లార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాబు, నాయకులు బాల్‌రెడ్డి, శ్రీశైలం, నాయకులు వెంకటేశ్‌గౌడ్, సునీత, గంగమ్మ, జ్యోతి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పరశురాం తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి...

బడంగ్‌పేట్: బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దబావి నాగ నందీశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మంగళవారం కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ సెకండరీ క్యాడర్ నాయకుల ఆగడాలు, దౌర్జన్యాలు, పెత్తనం ఎక్కువ కావడంతో తట్టుకోలేక బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరినవారిలో నాగేంద్రబాబు, భరత్ కన్న, భానుప్రసాద్, భరత్, అభిషేక్ తదితరులున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు ఉన్నారు.

స్థానికులకు డబుల్ బెడ్రూంలు



ప్రచారంలో మాట్లాడుతున్న అందెల



మామిడిపల్లిలో ప్రచారం చేస్తున్న శ్రీరాములు యాదవ్ సతీమణి అండాలు

బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

తుక్కుగూడ: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే స్థానికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తుక్కుగూడ, ఇమామ్‌గూడ, తదితర గ్రామాల్లో ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి సబితారెడ్డి స్థానికులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా నగరానికి చెందిన మైనార్టీలకు ఓట్ల కోసం పంపిణీ చేసిందన్నారు. కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు రాజు, భావన, శివకుమార్, విలాస్, హేమలత, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పతి కోసం.. సతి ప్రచారం

పహాడీషరీఫ్: నామినేషన్ల గడువు ముగియడంతో మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ విజయం కోసం ఆయన సతీమణి అండాలు మామిడిపల్లిలో మంగళవారం గడపగడపకూ తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని ప్రజలకు అభ్యర్థించారు. కార్యక్రమంలో సాయిలత, అనిత, అస్మాబేగం, అమృత, అనిత, సునిత, సోని, నివేదితలతో పాటు నాయకులు నరేష్‌యాదవ్, గణేశ్‌గౌడ్, రంగనాథ్, నయీం పాల్గొన్నారు.

బరిలో ఉండేదెవరో?

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఎన్నికల బరిలో నిలిచేది ఎవరనేది నేడు (బుధవారం) తేలనుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో ముగియనుంది. నామినేషన్ల పరిశీలన అనంతరం 57 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న విషయం తెలిసిందే. ప్రధాన పార్టీలతో పాటు ఇండిపెండెంట్లు, చిన్నచిన్న పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్లు, చిన్న పార్టీల అభ్యర్థులు పోటీ నుంచి ఉపసంహరించుకునేలా మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. అనంతరం బరిలో ఉండేది ఎవరనేది తేలనుంది.

యువతకు పెద్దపీట

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం యువత పక్షపాతని, యువజన సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కేపురం డివిజన్ ఎన్‌టీఆర్ నగర్ ఫేస్ 1కు చెందిన బీజేపీ, యువ మోర్చా నేతలు సబితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యువనేత కార్తీక్‌రెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సబితారెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు దేశంలో 45 ఏళ్లలో లేనంత నిరుద్యోగం పెరిగిందని, కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో 16 లక్షల ఖాళీలు ఉన్న భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీకి ప్రభుత్వం కృషి చేస్తుంటే బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పేపర్ లీకులలో ఎవరి మనుషులు ఉన్నారో ప్రపంచం అంతా చూసిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఐటీఐఆర్ రద్దు చేశారు. యువత ఉద్యోగ అవకాశాలు దూరం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశమంతా విద్యా సంస్థలు కొత్తగా అనేకం పెట్టిన తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్రం ఇవ్వకున్న జిల్లాకో మెడికల్ కాలేజీ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాజిద్, ఊర్మిలారెడ్డి, మురళీధర్ రెడ్డి, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న మైనార్టీ నాయకులు



జల్‌పల్లిలో ప్రచారంలో పాల్గొన్న కేఎల్లార్

మైనార్టీ డిక్లరేషన్‌తో మేలు

మహేశ్వరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్లార్

పహాడీషరీఫ్: మైనార్టీ డిక్లరేషన్‌తో ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకుంటుందని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కేఎల్లార్ పేర్కొన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాంకాలనీ, జల్‌పల్లి, పహాడీషరీఫ్, షాహీన్‌నగర్, ఉస్మాన్‌నగర్, కొత్తపేట, నబీల్ కాలనీ, డ్రీమ్ సిటీ, ఎర్రకుంటలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కేఎల్లార్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి నెల మహిళలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500లు బోనస్ ఇస్తామన్నారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యు, ఇళ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే, చేయూత కింద రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా వర్తింపజేస్తామన్నారు. జల్‌పల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉజ్మా షాకీరా, రవికుమార్, శ్రీనివాస్, యాకుబ్, అహ్మద్ బామ్, బారీ, మఖ్దూం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

మహేశ్వరం: మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన పలువురు ముస్లిం యువకులు, మైనార్టీ నాయకులు మహ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి వారి ఓట్లతో గద్దెనెక్కి మోసం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నా రు. పార్టీలో చేరిన వారిలో సయ్యద్ జావీద్ అలీ, సయ్యద్ ముషాఫ్ అలీ, మహ్మద్ సర్దార్, మహ్మద్ షాన్‌తో, ఇబ్రాహీం, రవూఫ్, మహ్మద్ పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ ముదిరాజ్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎంఏ.జావీద్, షఫీ బాబా, గౌస్, అబ్దుల్ ఖాలేద్,మహ్మద్ ఖాదీర్, ఎంఏ.రజాక్ పలువురు పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about criminal cases. (As per the Judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court in W.P (Civil) No. 536 of 2011 (Public Interest foundation of ORS VS Union of India & ANR)

Name and address of Candidate: Kicchanagari Laxma Reddy S/o. Kicchannagari Konda Reddy R/o 2-9, Masaniguda, Shankarpalle Mandal, Ranga Reddy Dist.

Name of Politcal Party : Indian National Congress

Name of Election : Legislative Assembly - 2023.

Name of the State : Telangana

Name of the constituency : 50- Maheshwaram.

I Kicchanagari Laxma Reddy, a candidate for the above mentioned election declare for public information the following details about my criminal Antecedents.

Table

(a)	Case No.	**C.C.No. 114/2018**	- Nil-	-Nil-
(b)	Name of the Court	XV Metropolitan Magistrate Cyberabad at Medchal	-Nil-	-Nil-
(c)	Sections of Acts /Codes involved (give no. of the Section e.g. Section of IPC, etc.).	3 (1) (t) of SCs & STs (POA) ACT	-Nil-	-Nil-
(d)	Brief description of offence for which convicted	A complaint lodged alleging for insulting Dr. B.R. Ambedkar Statue during a meeting	-Nil-	-Nil-
(e)	Dates of orders of conviction	NOT APPLICABLE	-Nil-	-Nil-
(f)	Punishment imposed	NOT APPLICABLE	-Nil-	-Nil-
(g)	Whether any Appeal has been filed against conviction order (Mention YES or NO)	NO	-Nil-	-Nil-
(h)	If answer to (g) above is YES, give details and present status of appeal	NOT APPLICABLE	-Nil-	-Nil-

(6A) I have given full and up-to-date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraphs (5) and (6).
[candidates to whom this item is not applicable should clearly writ NOT APPLICABLE IN VIEW OF ENTRIES IN 5(i) and 6(i), above]

Sd/- **KICCHANAGARI LAXMA REDDY,** 50 - Maheshwaram candidate

సబితారెడ్డి విజయం ఖాయం

కందుకూరు: మహేశ్వరంలో సబితారెడ్డి విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, బీఆర్ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని మాదాపూర్‌లో సబితారెడ్డి తరపున ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీపీ మహేశ్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కృష్ణరాంభూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆర్.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ పాండురంగారెడ్డి, యూత్ అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.సామయ్య, మాజీ సర్పంచ్ కె.జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ స్వప్న



తుక్కుగూడ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో..

ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్.లచ్చానాయక్ ఆధ్వర్యంలో పెద్దమ్మ తండాలో మండల పరిధిలోని పులిమామిడి, చిప్పలపల్లి, ధన్నారం, మురళీనగర్, పెద్దమ్మతండా, దావూద్‌గూడ, పోచమ్మతండా, బంజరుగడ్డ తండాలకు చెందిన యువతతో పార్టీ ముఖ్య నాయకులు సమావేశమైయ్యారు. సబితమ్మ గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు సుమన్‌నాయక్, విజయరాజునాయక్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పాండుగౌడ్, యూత్ నాయకులు పాల్గొన్నారు



కందుకూరు: యువతతో సమావేశమైన నాయకులు

సరూర్‌నగర్‌లో ముమ్మర ప్రచారం

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. సబితమ్మను గెలిపిస్తామని ప్రజలే ముక్త కంఠంతో చెబుతున్నారని మాజీ కార్పొరేటర్ అనితారెడ్డి తెలిపారు. మంగళవారం సబితమ్మకు మద్దతుగా బాపూనగర్, కుమ్మరబస్తీ, చౌడీలలో ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సబితారెడ్డి గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్, దయాకర్‌రెడ్డి, అంకిరెడ్డి, అశోక్, సుదామా, అరవింద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

తుక్కుగూడ: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తుక్కుగూడ మున్సిపాలిటీ ఆ పార్టీ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్య యాదవ్ పేర్కొ న్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సబితారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సబితమ్మకు మద్దతుగా..

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లోని రోమా4, ఎంసీఆర్ కాలనీలో మంత్రి సబితారెడ్డికి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ భీమిడి స్వప్న ప్రచారం నిర్వహించారు. కాలనీల అభివృద్ధికి పాటు పడుతున్న మంత్రి సబితారెడ్డిని మరోమారు గెలిపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.